





For Copies
Nishapathi
48/101, Huda Complex
Saroor Nagar
Hyderabad – 500 035

వృత్తి రీత్యా సివిల్ ఇంజినీరు, ప్రవృత్తి రీత్యా కథా, నవలా రచయితా, కవీ ఐనా నిశాపతి (ఎం.హెచ్.వి.సుబ్బారావు) గారి మూడో కథా సంపుటి ఈ పుస్తకం. వృత్తీ, ప్రవృత్తులకు తగినట్లే బి.ఇ(సివిల్ ఇంజినీరింగ్), ఎం.ఏ(తెలుగు) డిగ్రీలనందుకున్న నిశాపతి గారు వ్రాసిన కథలు వాసిలో తక్కువే ఐనా ఒక్కోకథా దేనకదే వైవిధ్యతతో కూడి ఉంటుంది. 20 కథలున్న ఈ సంపుటికి మునిపల్లెరాజు గారు ఆత్మీయమైన, ఆసక్తికరమైన ముందుమాట రాశారు. రచయితగారు ముందుగా చెప్పారు " ఒక కథా సంపుటిలో ఉన్నకథలన్నిటినీ సూత్రబద్ధంచేస్తూ ఒకతాత్వికత ఉండాలేమో నాకు తెలీదు. అసలు మనిషి జీవితాంతం ఒకే తాత్వికతకు కట్టుబడి ఉండాలనీ, వుంటాడనీ, నేను నమ్మను" అని. అది నిజమే.. రచయిత రచనలో అప్పటి సామాజిక పరిస్థితుల ప్రభావమూ, రచనకు ప్రేరేపించిన సంఘటనలూ, రచయిత మానసిక స్థితీ ఎంతోకొంత ప్రతిబింబిస్తాయన్న విషయం ఎవరూకాదనలేని వాస్తవం. ఇందుకు తగినట్లే ఈ సంపుటిలో ఆలోచింపచేసే కథలూ, నవ్వించే కథలూ, గిలిగింతలు పెట్టే శృంగార కథలూ, పిల్లలకథలూ, సైన్సు ఫిక్షను కథలూ ..కలిసి ఉన్నాయి. ఏ తరహా కథ వ్రాసినా నిశాపతిగారి ముద్ర కనిపిస్తుందందులో.. సరళమైన శైలీ, చివరంటా చదివించే కథనం, కళ్ళకు కట్టినట్లుండే సంఘటనల సమాహారం..ఈ కథల్లోని ప్రత్యేకత. అన్ని కథలూ ప్రసిద్ధ పత్రికల్లో ప్రచురించబడినవే. తెలుగులో మంచి కథలు చదవాలనుకునే వారందరూ చదివితీరాల్సిన పుస్తకం.




కవికోకిలగా తెలుగు సాహితీలోకంలో పదికాలాలు నిలిచిపోయే రచనలు చేసిన శ్రీదువ్వూరిరామిరెడ్డిగారి జీవిత చిత్రణ ఈ గ్రంథం. దీన్ని రాసింది మరో ప్రసిద్ధ రచయిత కె.వి.ఆర్‌గా అందరికీ తెలిసిన శ్రీకె.వి.రమణా రెడ్డిగారు. ఒక ప్రసిద్ధ రచయిత జీవిత చరిత్రని మరో ప్రసిద్ధ రచయిత వ్రాయడం వల్ల ఈ గ్రంధానికి ఒక ప్రత్యేకత చేకూరింది. కె.విఆర్ తరువాతి కాలంలో మరో రెండు జీవిత చిత్రణలు రాసినా ఆయన రాసిన మొదటి జీవిత కథ ఇదే దువ్వూరి రామి రెడ్డి గారి సమకాలీనులని, దాయాదులనీ ఇంటర్వ్యూలు చేసి వారందించిన విశేషాల్ని విశ్లేషించి, విరుద్ధమైన సంఘటనలని విసర్జించి ఆనాటి సమాకాలీన సామాజిక పరిస్థితుల్ని కూడా జోడించి ఈ గ్రంధాన్ని విస్తరించినట్లు కె.వి.ఆర్‌గారు తన ఉపోద్ఘాతంలో చెప్పారు. 1964 లో ఆయన వ్రాసిన ఈ గ్రంథం చాలా ఆసక్తి కరంగా సాగింది. 1895 లో జన్మించి 1947 లో మరణించిన కవికోకిల జీవితం అంతా అనుకోని మలుపులే. ఇరవయ్యేళ్ళ వయసులోనే కావ్యరచన, 30 ఏళ్ళ వయసులో మొదటి భార్య మరణం, తరువాతి సంవత్సరమే పుత్రిక మరణం, అనారోగ్యం, మళ్ళీ 1929లో ద్వితీయ వివాహం, మళ్ళీ కావ్యరచన, 1936లో చలచిత్ర రంగప్రవేశం..అన్ని సంఘటనలనీ నాటకీయంగా అనితరసాధ్యమైన శైలిలో అందించారు కె.వి. ఆర్‌గారు. కవికోకిల గారి జీవితం గురించి తెలుకోవడానికీ, ఆయన కావ్య సౌరభం గురించిన విశ్లేషణలు తెలుసుకోడానికీ అన్నింటినీ మించి కె.వి.ఆర్‌గారి రచనా శైలిని ఆస్వాదించడానికి ఈ పుస్తకం చదివాలి.

*ప్రతులకు*

*దువ్వూరి రామిరెడ్డి విజ్ఞా న సమితి*

*కేరాఫ్ నెల్లూరు వర్ధమాన సమాజము*

*టౌన్ హాల్, నెల్లూరు - 524 001*

---

ఈ శీర్షికలో తమ పుస్తక పరిచయాలు ప్రచురింపబడాలనుకునే వారు, తమ పుస్తకాలు ఒక్కొక్క కాపీని క్రింది ఎడ్రసుకి మెయిల్ చెయ్యి వలసిందిగా ‘కౌముది‘ విజ్ఞప్తి చేస్తోంది.

Editor
KOUMUDI(Web Monthly)
425- Escudo Ct
Dublin, CA 94568,USA